# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 24 ఏప్రిల్ 2025 | పేజీలు 8





- మున్సిపల్ చర్యలు లేకుండా.! అధికారులు స్వీకరించిన "తాంబూలం" ఎంత..?
- టౌన్‌ప్లానింగ్ విభాగం సౌజన్యంతో ప్రమాదకర అక్రమ కట్టడాలు..?
- ప్రభుత్వ పెద్దల పలుకుబడి ఉందనే ధైర్యం ఇష్టానుసారంగా విధుల నిర్వహణ..?

# హైస్కూల్ "సీజ్" చేయకుండా..!

# తీసుకున్న "ఫీజు" ఎంత..?

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 23:**

ఏదిఏమైనప్పటికీ కార్పోరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వ అధికారుల అండ దండిగానే లభిస్తుందని నిరుపిస్తున్నారు.. చట్టాలను తొక్కిపెట్టి, నిబంధనలకు తిలోదకాలు వదులుతున్నారు.. అధికారుల చేతివాటానికి "అక్రమ కట్టడాల్లో- అనుమతిలేని హైస్కూల్" నిర్వహిస్తుంటే..! సీజ్ చేయకుండా కార్పోరేట్ విద్యాసంస్థకి సలా కొడుతున్నారు.. జిల్లా విద్యాశాఖ అధికారి మొదలుకొని మండల విద్యాధికారి మామూళ్ళ మత్తులో జోగుతున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అవినీతి అధికారుల తీరుపై "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు వచ్చినా..! "దున్నపోతు మీద వర్షం పడిన" చందంగా వ్యవహరిస్తున్నారు.. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడానికి వెళ్ళిన మున్సిపల్, భేరం కుదుర్చుకుని వెనుదిరిగారని ఆరోపణలను లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ సమర్ధిస్తున్నారా..? కార్పోరేట్ విద్యాసంస్థకి అనుమతి లేదని తెలిసిన విద్యాశాఖ అధికారులు..! ఏసీ క్యాంపస్ పనులు చేపడుతూ, అడ్మిషన్‌లు వసూళ్ళు చేస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు నిల్..అటు పనులు నిలిపి వేయకుండా..!ఇటు సీజ్ చేయకుండా పిట్టికథలు చెబుతూ కాలయాపన చేస్తున్నారు.. దుండిగల్ మున్సిపల్ అండ్ విద్యాశాఖ అధికారుల, సమిష్టి కృషి, సమన్వయంతో విద్యార్థులను ప్రమాదంలో పెడుతున్నారు.. అనుమతుల్లేని పాఠశాలకు అడ్మిషన్‌లతో తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేసేందుకు విద్యాశాఖ కీలకపాత్ర పోషిస్తుంది.. రెండు శాఖలు ఏ మేరకు ముడుపులు స్వీకరించారో కానీ.. అర్హత లేని అపార్ట్‌మెంట్‌లో హైస్కూల్ నిర్వహణకు సహకరించి, భవిష్యత్తు ప్రమాదాలకు ఒడిగడుతున్నారు.. రేపోమాపో "ఫైర్ ఎన్‌ఓసి" వస్తుందని అక్రమార్కుల ధీమా వ్యక్తం చేయడం గమనార్హం..




-2లో

బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో రెసిడెన్షియల్ భవనంలో- కమర్షియల్‌గా నారాయణ హైస్కూల్ నిర్వహణ..

- దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్‌లో.. అక్రమ నిర్మాణంలో అనుమతిలేని హైస్కూల్..
- బీఆర్ఎస్ నేత అక్రమ కట్టడానికి బరితెగించి సహకరిస్తూ..! టిజి-బిపాస్ చట్టానికి తూట్లు..
- విద్యాశాఖ అనుమతి లేకుండానే "నారాయణ హైస్కూల్‌కి" అడ్మిషన్‌లు..
- పర్మిషన్ లేదు "సీజ్" చేస్తామని చెప్పిన ఎంఇఓ 'ఫీజు' తో సరిపెట్టినట్టు ఆరోపణలు..
- జీవో నెం.168 నిబంధనలు ఉల్లంఘించి 4 మీటర్ల సెట్‌బ్యాకులో గదుల నిర్మాణం..
- బౌరంపేట్ ఎస్ఆర్‌కే వెంచర్ కమాన్ వద్ద ఇంటి పర్మిషన్‌తో వ్యాపార సముదాయం..
- సెట్‌బ్యాకులు ఆక్రమించి.. 100 ఫీట్ల రోడ్డు ఎఫెక్ట్‌లో కమర్షియల్ నిర్మాణం..
- ముడుపులు పుచ్చుకుని బహిరంగంగానే సహకరిస్తున్న దుండిగల్ టౌన్‌ప్లానింగ్..?

# పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా ఖబర్దార్:ఆకుల సతీష్..




- హిందూ టూరిస్టులను వెతికి మరీ కాల్చి చంపడంపై ఆకుల సతీష్ ఆగ్రహం..
- పాకిస్తాన్ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు..
- కాల్పుల్లో గాయపడిన టూరిస్టులు తొందరగా కోలుకోవాలని ప్రార్థించారు..
- నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ వద్ద ఆకులసతీష్ ఆధ్వర్యంలో నివాళులు..
- చౌరస్తాలో భారీ సంఖ్యలో ప్రజలు కొవ్వొత్తులు వెలిగించి ప్రదర్శించారు..

-3లో


## మజ్లిస్ వర్సెస్ బీజేపీ... ముగిసిన హైదరాబాద్ స్థానిక

# సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- 77.56 శాతం నమోదైన ఓటింగ్
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- రేపు ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో 77.56 శాతం ఓటింగ్ నమోదైనట్లు

-4లో



# హైస్కూల్ "సీజ్" చేయకుండా..! తీసుకున్న "ఫీజు" ఎంత..?


పెన్ పవర్
పర్మిషన్‌లేని పాఠశాల అడ్మిషన్‌లకు..! తల్లితండ్రులదే బాధ్యత..!
దుండిగల్ విద్యాధికారి కృష్ణ బాధ్యతా రహితంగా సమాధానం..


పర్మిషన్‌లేని పాఠశాల అడ్మిషన్‌లకు..! తల్లితండ్రులదే బాధ్యత..!


పెన్ పవర్
నారాయణ..! బోర్డు తీసేయ్.. స్కూల్ మూసేయ్


నారాయణ..! బోర్డు తీసేయ్... స్కూల్ మూసేయ్..






పెన్ పవర్
బౌరంపేట్ "నారాయణ హైస్కూల్"కి..! అనుమతుల్లేవు..!


బౌరంపేట్ "నారాయణ హైస్కూల్"కి..! అనుమతుల్లేవు..!

-

మొదటి
**పేజి తరువాయి**

ప్రభుత్వ నిభందనలు ఉల్లంఘించే అక్రమ నిర్మాణ దారులకు మున్సిపల్ వ్యవస్థ కొండంత అండ ఉంది..! ప్రభుత్వం సూచించిన "ఎన్‌సిఆర్‌టి" నిబంధనలకు పాతరేసి..! చట్టబద్ధత లేని కోర్సులు, అధిక ఫీజులు వసూళ్ళకు పాల్పడే..! కార్పోరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ కొమ్ముకాస్తుంది.. బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో నారాయణ హైస్కూల్‌కి అనుమతి లేకపోయినా..! మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారులు అడ్మిషన్‌లు ప్రోత్సహించడం ఏమంటారో జిల్లా ఎడ్యుకేషన్ అధికారి చెప్పాలి..? అధికారుల చేతివాటం అనాలా..? సీజ్ చేస్తామని చెప్పిన దుండిగల్ ఎంఇఓ కృష్ణ "టేక్ డైవర్షన్" అంటూ వెనుకడుగు వేయడంలో అర్థం ఏంటో..? మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ సారు అయినా చెబుతారా..? రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతుల అపార్ట్‌మెంట్‌లో నిబంధనలకు తిలోదకాలు..! జీవో నెంబర్.168 ప్రకారం రెసిడెన్షియల్ నిబంధనలకే దిక్కులేదంటే..! అదే అక్రమ నిర్మాణాన్ని నారాయణ హైస్కూల్‌కి అద్దెకిచ్చి, శరవేగంగా "ఏసి క్యాంపస్" పనులు చేపడుతున్నారు..! అటు మున్సిపల్..! ఇటు విద్యాశాఖ అధికారులు, చర్యలు తీసుకోకుండా, ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..

## నిబంధనలకు తిలోదకాలు.. రోడ్డు ఎఫెక్ట్‌లో నిర్మాణం..

రెసిడెన్షియల్ అనుమతులు పొందిన నిర్మాణ దారులు నిబంధనలకు తిలోదకాలు వదిలారు.. సెట్‌బ్యాకులు భవనం చుట్టూ మూడు వైపుల 3.5 మీటర్లు (12 ఫీట్లు) భవనం ముందు భాగంలో 6 మీటర్లు(20 ఫీట్లు) వదిలి నిర్మాణం చేపట్టాలి.. మరోవైపు 100 ఫీట్ల ప్రపోజ్డ్ రోడ్డు పనులు కూడా జరుగుతున్నది తెలిసిందే.. ప్రస్తుతం ఉన్న రోడ్డు 24.00 మీటర్లు కాగా..! 100 ఫీట్ల రోడ్డు కోసం అదనంగా 6 మీటర్లు కలుపుకొని మొత్తం 30.00 మీటర్లు రోడ్డు వెడల్పు ఉండే విధంగా చూడాలని అనుమతుల కాపీలో మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.. నిబంధనల ప్రకారం ఉన్న రోడ్డుకు ఇరువైపులా 3 మీటర్లు(10 ఫీట్లు) వదిలి ఆ తర్వాత రెసిడెన్షియల్ భవనానికి 6 మీటర్లు (20 ఫీట్లు) సెట్‌బ్యాకులు వదిలిపెట్టాలి.. మొత్తం 30 ఫీట్లు వదిలి నిర్మాణం చేపట్టాలి కాని రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు..

## బౌరంపేట్ ఎస్‌ఆర్‌కే వెంచర్‌లో.. ఇంటి పర్మిషన్‌తో కమర్షియల్ కాంప్లెక్స్..

బౌరంపేట్ "ఎస్‌ఆర్‌కే" కమాన్ పక్కనే.. రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ కట్టడంపై టౌన్‌ప్లానింగ్ అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్నట్టు చర్యలు లేని విధులే స్పష్టతను ఇస్తుంది.. మున్సిపల్ పరిధి బౌరంపేట్ నుండి మల్లంపేట్ వైపు వెళ్ళే 100 ఫీట్ల రహదారి పక్కనే ఉన్న "ఎస్‌ఆర్‌కే" వెంచర్ కమాన్ పక్కనే ఓ భారీ అక్రమ నిర్మాణానికి అధికారులు రెసిడెన్షియల్ పర్మిషన్ మంజూరు చేశారు.. సర్వే నెంబర్లు: 692,693,766,767,771,772,,773,774,775,776,777,778,779,779/A,780,781,781/AA,782, 782/A,782/AA,786 అండ్ 787లో..! ప్లాట్ నెంబర్:174, 175 లో..! సైట్ ఏరియా సుమారు 940 గజాలు (785.78 మీటర్లు) 1 స్టిల్ట్ + 5 పై అంతస్తులకు

"ఫైల్ నెంబర్: 008918/BP/DTCP/3144/0035/2022 లో

"పర్మిట్ నెం.0029/BP/3144/2022" 2022 నవంబర్ 15న రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకున్నారు..

# పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా ఖబర్దార్:ఆకుల సతీష్..







- హిందూ టూరిస్టులను వెతికి మరీ కాల్చి చంపడంపై ఆకుల సతీష్ ఆగ్రహం..
- పాకిస్తాన్ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు..
- కాల్పుల్లో గాయపడిన టూరిస్టులు తొందరగా కోలుకోవాలని ప్రార్థించారు..
- నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ వద్ద ఆకులసతీష్ ఆధ్వర్యంలో నివాళులు..
- చౌరస్తాలో భారీ సంఖ్యలో ప్రజలు కొవ్వొత్తులు వెలిగించి ప్రదర్శించారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 23:** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరి తోయిబా టెర్రరిస్టుల మారణహోమంపై, నిజాంపేట్ హనుమాన్ ఆలయం వద్ద, ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శనతో మృతిచెందిన వారికి నివాళులు అర్పించారు.. మంగళవారం అనంత నాగ్ జిల్లాలో పహల్గావ్ ప్రాంతంలో హిందూ టూరిస్టులను పేరు ఐడి కార్డు చూసి కాల్చి చంపడంపై చూస్తేనే పాకిస్తాన్ ఉగ్రవాదులకు, జమ్ము కాశ్మీర్ కంటే, హిందువులపై కసి, కోపం ఉన్నట్టు తెలుస్తుందని సతీష్ అన్నారు.. టెర్రరిస్టుల కాల్పివేతలో దాదాపు 30 మంది మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కాల్పుల్లో గాయపడిన టూరిస్టులు వెంటనే కోలుకోవాలని ప్రార్థించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ వద్ద ఆకుల సతీష్ బృందం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు..

## హిందువులను టార్గెట్ చేసి కాల్చిచంపారు..

ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ లష్కరి తోయిబా సంస్థ జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత గత తొమ్మిది సంవత్సరాల్లో ఎలాంటి ఉగ్రవాదుల ఆటంకాలు లేకుండా శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌లో, ప్రజాస్వామ్యం, పర్యాటక రంగం అభివృద్ధి చెందిన సమయంలో పాకిస్తాన్ కుట్రపన్నిందని ఆరోపించారు.. ఒకవైపు మోడీ దుబాయ్ పర్యటన, అమెరికా ఉపాధ్యక్షులు ఇండియా పర్యటనలో ఉన్న సందర్భంలో..! పాకిస్తాన్ టెర్రరిస్టులు, భారతీయ హిందూ టూరిస్టులని టార్గెట్ చేసుకొని మతం ప్రతిపాదికన హిందూ పర్యాటకులను ఏరి కోరి చంపడం చూస్తేనే తెలుస్తుందని అన్నారు..

## హిందువులు ఏకతాటిపైకి కదిలి రావాలి..

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై కేంద్ర ప్రభుత్వం మరొకసారి సర్జికల్ స్ట్రైక్ చేసి తగిన బుద్ధి చెప్పాలని, పాకిస్తాను ఉగ్రవాదులు హిందువులనే టార్గెట్ చేసుకొని దాడులు చేస్తున్నారంటే భారతదేశంలో హిందువులందరూ కూడా ఏకధాటిపైకి రావాలని సూచించారు.. పాకిస్తాన్‌కి తగిన బుద్ధి చెప్పి, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ని కూడా భారతదేశం ఆక్రమించుకోవాలని ఆకుల సతీష్ తెలిపారు.. ఇప్పటికైనా దేశంలో ఉన్న కుహనా సెక్యులర్‌లు, ఉగ్రవాదుల పట్ల మెతక వైఖరి వీడి, ఉగ్రవాదుల దుశ్చర్యలపై ముక్త కఠంతో గలమెత్తాలని అన్నారు.. ఉగ్రవాదులు పేరు మతం అడిగి మరీ చంపుతున్నారంటే కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పాలి.. హిందూజాతి సంఘటితం కావాలని, కాల్పుల్లో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, సుధాకర్ రెడ్డి, చందు, జగదీశ్వర్, ఎల్ల స్వామి, ముఖేష్, కావూరి వినయ్, నవీన, సుధాకర్, కృష్ణారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.






# మజ్లిస్ వర్సెస్ బీజేపీ... ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- మొదటి పేజీ తరువాయి

అధికారులు తెలిపారు. బీఆర్ఎస్ మినహా బీజేపీ, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ప్రజాప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ నెల 25న ఓట్ల లెక్కింపు జరగనుండగా, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. బీజేపీ గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్, మజ్లిస్ పార్టీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ఉన్నారు. 81 మంది కార్పొరేటర్లకు గాను 66 మంది, 31 మంది ఎక్స్-అఫిషియో సభ్యులలో 21 మంది ఓటు వేశారు. మజ్లిస్ పార్టీ తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ తరపున గౌతమ్ రావు పోటీ చేస్తున్నారు.

## అఘోరీ ఆడనా.. మగనా.. ఏ బ్యారెక్ లో పెట్టాలి : తిప్పి పంపిన సంగారెడ్డి జైలు అధికారులు




హైదరాబాద్ పెన్ పవర్:తెలుగు రాష్ట్రాల్లో గత కొంత కాలంగా సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేసి చేవెళ్ల కోర్టుకు హాజరు పర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్? విధించారు. జైలు అధికారులు అఘోరి శ్రీనివాస్? కు షాక్? ఇచ్చారు. అఘోరి ట్రాన్స్? జండర్? అయినందున లింగ నిర్ధారణ కాకుండా ఏ బ్యారక్? లో ఉంచలేమని సంగారెడ్డి సెంట్రల్? జైలు అధికారులు తిప్పి పంపారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్లు వైద్య పరీక్షలు జరిపి అఘోరి శ్రీనివాస్? కు లింగ నిర్ధారణ చేసే అవకాశం ఉందని సమాచారం అందుతోంది.
ఇదిలా ఉంటే అఘోరీ శ్రీనివాస్? ను సంగారెడ్డి ? జైలుకు తరలించగా అరుపులు.. కేకలతో అక్కడ హంగామా సృష్టించాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలని అఘోరి పట్టుబట్టాడు. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీకి చేవెళ్ల కోర్టు రిమాండ్? విధించింది. అయితే ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి లింగా నిర్ధారణ విషయంలో ట్రాన్స్? జండర్? ఫిమేల్? వైద్యులు ధృవీకరించారు.
దీంతో సంగారెడ్డి జైలు అధికారులు అఘోరీ శ్రీనివాస్? అనుమతి నిరాకరించారు. మరోసారి వైద్య పరీక్షల నిమిత్తం చేవెళ్ల ఆస్పత్రికి మొకిల పోలీసులు తరలించారు. వైద్యుల నివేదిక ఆధారంగా అఘోరి ఏ జైలుకు తరలించాలో పోలీసులు నిర్ణయం తీసుకుంటారు. చంచల్? గూడ జైలులో ట్రాన్స్? జండర్లకు ప్రత్యేక బ్లాక్? ఉండటంతో... అఘోరి శ్రీనివాస్? ను చంచల్?గూడకు తరలించే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది: కేటీఆర్



హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటివరకు సహకరించిందని, సభ ముగిసే వరకు ఇదే సహకారం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఇది ప్రభుత్వ వ్యతిరేక పోరాట సభ కాదని, కేవలం పార్టీ వార్షికోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అస్థిత్వాన్ని కేసీఆర్ హిమాలయాల స్థాయికి తీసుకెళ్లారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారు గులాబీ జెండా వైపే చూస్తున్నారని, బీఆర్ఎస్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని కేటీఆర్ అన్నారు.
వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ గతంలో అనేక విజయవంతమైన సభలు నిర్వహించిందని, ఇప్పుడు పార్టీ వార్షికోత్సవ సభకు కూడా ఇదే వేదిక కావడం సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నామని, సుమారు 40 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. వేసవి దృష్ట్యా 10 లక్షల మంచి నీటి బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని, వైద్య సేవలకు గాను 100 వైద్య బృందాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ సరఫరాపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని అన్నారు. ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేనందున, సభా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తగా 200 జనరేటర్లను ఏర్పాటు చేసుకుంటున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ అతిపెద్ద బహిరంగ సభగా నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎడ్లబండ్లపై కూడా సభకు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ సభ వేదికగా కేసీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును, బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తారని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్రంలోని 12,796 గ్రామ పంచాయతీలలో పార్టీ జెండా ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

**పహల్గాం మృతులకు నివాళి**

అంతకుముందు, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

# హైదరాబాద్ ఎమ్మెల్సీ పోలింగ్ ముగిసింది : 112కు.. 88 ఓట్లు మాత్రమే పడ్డాయి





హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సారి కూడా ఈ స్థానం ఏకగ్రీవం అవుతుందని భావించినప్పటికీ అనూహ్యంగా బీజేపీ ఇక్కడ ఎన్నిక జరిగింది. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ ముగిసే సమయానికి 78.57 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ పోలింగ్‌ను బీఆర్ఎస్ బహిష్కరించడంతో మిగిలిన కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు, అఫీషియో సభ్యులు పాల్గొన్నారు. ఈ నెల 25న ఉదయం 8 గంటలకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుంది.

**22ఏళ్ల తర్వాత హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నిక ప్రక్రియ 22 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు జరిగింది. ఈ స్థానంలో ఈ 22 ఏళ్లుగా పోలింగ్ అనేది జరగలేదు. అభ్యర్థి ఏకగ్రీవమే జరిగింది. కాగా ఈసారి పోటీలో నిలబడాల్సిందేనని బీజేపీ నిశ్చయించుకోవడంతో పోలింగ్ అనివార్యమైంది.

ఈ ఎన్నికలో మొత్తం 112 మంది ఓటర్లు ఉండగా 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ గౌతంరావు, ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హసన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్?ఎస్? పోటీకి దూరంగా ఉన్నాయి. బీఆర్ఎస్ ఓటింగ్‌లో సైతం పాల్గొనబోమని ప్రకటించింది. దీంతో ఎంఐఎం, బీజేపీ మధ్య పోటీ ఉండనుంది. మే 1న ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీకాలం ముగియనుండటంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. అయితే ఈ సారి కూడా ఈ స్థానం ఏకగ్రీవం అవుతుందని భావించినప్పటికీ అనూహ్యంగా బీజేపీ రంగంలోకి దిగడంతో ఎన్నిక అనివార్యమైంది.

# లష్కర్ ఈ తోయిబా షాడో గ్రూపే ది రెసిస్టెన్స్ ఫ్రంట్ : ఆన్ లైన్ ద్వారా ఉగ్రవాదుల రిక్రూట్ మెంట్స్

**హైదరాబాద్ పెన్ పవర్:**దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లోని బైసరన్ అనే రహదారిపై సమీపంలో పర్యాటకులపై నిన్న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించగా, అనేక మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ దాడికి పాల్పడింది ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) అని కేంద్ర వర్గాలు తెలిపాయి. ప్రముఖ ఉగ్రవాద సంస్థ లష్కర్ ఈ తోయిబా షాడో గ్రూపే ది రిసెస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్?) అని తెలుస్తోంది. ఈ గ్రూపు 2019లో కార్యకలాపాలను ప్రారంభించింది. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కాశ్మీర్ యువతను ఆకర్షించడం, వారికి భారత్ పట్ల వ్యతిరేక భావన కలిగించి తమ ఉగ్రవాద సంస్థలో చేర్చుకోవడంలో కీలకగా వ్యవహరిస్తోంది. జనవరి 2023లో చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం కింద టిఆర్ఎఫ్‌ను "ఉగ్రవాద సంస్థ"గా కేంద్ర హెూం శాఖ ప్రకటించింది, ఉగ్రవాద కార్యకలాపాలు, ఉగ్రవాదుల నియామకం, ఉగ్రవాదుల చొరబాటు, పాకిస్తాన్ నుంచి జమ్మూ కాశ్మీర్‌లోకి ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రచారం కోసం ఈ సంస్థ పనిచేస్తున్నట్టుగా గుర్తించింది. టిఆర్ఎఫ్ కాశ్మీర్‌లోని జర్నలిస్టులకు బెదిరింపులు జారీ చేసిన కొన్ని నెలల తర్వాత కేంద్ర హెూంశాఖ ఈ సంస్థను నిషేధించింది.

**దాడి వెనుక సైఫుల్లా కసూరి!**

పహల్గాం దాడికి పాల్పడింది తామేనని టీఆర్ఎఫ్? ప్రకటించినప్పటికీ దాని వెనుక ఉన్నది మాత్రం లష్కర్ ఈ తోయిబా అని తెలుస్తోంది. లష్కార్ ఈ తోయిబా కమాండర్ సైఫుల్లా కసూరి ఈ దాడికి వ్యూహ రచన చేసినట్టు తెలుస్తోంది. భారత సైన్యం దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. పాకిస్తానీ జాతీయుడైన సైఫుల్లా కసూరి లష్కర్ ఈ తోయిబాలో కీలక మైన వ్యక్తిగా గుర్తింపు ఉంది. ఈయన స్వస్థలం పాకిస్తాన్. ఖలీద్ అనే మారుపేరుతో పిలువబడే సైఫుల్లా ఈ దారుణానికి కుట్రపన్నినట్లు తెలుస్తోంది. సైఫుల్లా కసూరి ఎల్ ఇటీ గ్రూప్ వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్ సారధ్యంలో కమాండర్ గా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

# పహల్గాం ఉగ్రదాడి... శ్రీనగర్ హెూటల్‌లో చిక్కుకుపోయిన 80 మంది తెలంగాణ పర్యాటకులు

శ్రీనగర్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ వాసులు

పహల్గాం దాడి ఘటనతో భయాందోళన

శ్రీనగర్ హెూటల్‌లో చిక్కుకుపోయిన 80 మంది

సురక్షితంగా హైదరాబాద్ చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

సహాయం కోరుతూ పర్యాటకుల వీడియో విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి జమ్ముకశ్మీర్ పర్యటనకు వెళ్లిన యాత్రికులు శ్రీనగర్‌లో చిక్కుకుపోయారు. పహల్గాం సమీపంలో ఉగ్రదాడి జరిగిన కారణంగా తాము బస చేస్తున్న హెూటల్ నుంచి బయటకు రాలేకపోతున్నామని, తీవ్ర భయాందోళనతో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమను సురక్షితంగా స్వస్థలాలకు చేర్చాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్, వరంగల్,
మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన దాదాపు 80 మంది పర్యాటకులు జమ్ముకశ్మీర్ పర్యటనకు వెళ్లారు. వీరిలో హైదరాబాద్ నుంచి 20 మంది, వరంగల్ నుంచి 10 మంది, మహబూబ్‌నగర్ నుంచి 15 మంది, సంగారెడ్డి జిల్లాకు చెందిన 10 మంది ఉన్నట్లు సమాచారం. మెదక్ పట్టణానికి చెందిన రెండు కుటుంబాలు కూడా వీరిలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరంతా శ్రీనగర్‌లోని ఒక హెూటల్‌లో బస చేస్తున్నారు. పహల్గాంలో ఉగ్రదాడి ఘటనతో నెలకొన్న

భద్రతా పరిస్థితుల కారణంగా వీరంతా హెూటల్‌కే పరిమితమయ్యారు. తామున్న ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొని ఉందని, హెూటల్‌లో చిక్కుకుపోయామని పర్యాటకులు విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు. తమను వీలైనంత త్వరగా, సురక్షితంగా హైదరాబాద్‌కు తరలించాలని వారు కోరుతున్నారు.

## పహల్గం ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించిన అమిత్ షా

**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందినవారిని శ్రీనగర్‌కు తరలించారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అక్కడ వారికి నివాళులర్పించారు. అనంతరం మృతదేహాలను ప్రత్యేక విమానాల్లో స్వస్థలాలకు తరలించనున్నారు. షా త్వరలో పహల్గామ్‌కి బయలుదేరనున్నారు. ఈ దారుణ ఘటన మంగళవారం చోటుచేసుకుని 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఘటనా స్థలంలో భద్రతా ఏర్పాట్లు కఠినంగా కొనసాగుతున్నాయి.

## మంత్రి సంధ్యారాణిపై ఎమ్మెల్సీ కుంభా ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మెల్సీ కుంభా రవిబాబు మంత్రి సంధ్యారాణిపై ఫైర్ అయారు.అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఏ సమావేశంలో మంత్రి అసత్యాలు చెప్పారని మండిపడ్డారు.గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చెయాలని సభ్యులు డిమాండ్ చేసే క్రమంలో ఉద్రిక్తత తలెత్తిందని,దీనిపై మంత్రి సమాధానం చెప్పకుండా గత ప్రభుత్వపై విమర్శలు చెయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు.

## భారత జీవన విధానం ఆదర్శనీయం

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ దేశాలకు భారతీయ జీవన విధానం ఆదర్శనీయంగా నిలుస్తుందని భవిష్యత్తులో ఆయా దేశాలకు విశ్వగురుగా మార్గదర్శకం చేసే రోజు దగ్గరలోనే ఉందని భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు.విశాఖలో ఆత్మీయ సమ్మేళనంలో సోము ముఖ్య అతిధాగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ప్రధాని మోదీ హయాంలో దేశం అన్ని రంగాల్లోనూ పూర్తిగా పురోగాభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో కూడా భారతీయులు ఎంతో ఉన్నత స్థాయిల్లో ఉన్నారని ఆయా దేశాల్లో కూడా అభివృద్ధికి తోడ్పాటునందించడంలోనూ ఎంతో అగ్రగామిగా ఉన్నట్లు చెప్పారు. భారతదేశం ఏ ఒక్క దేశంతోనూ విభేదాలు పెంచుకోదని అందరితోనూ సామరస్య పూర్వకంగా ముందుకు సాగే విధానమే ఏకైక లక్ష్యమన్నారు. సామాన్యులను సైతం ప్రధానమంత్రులను చేసిన గొప్పతనం భాజాపాకే చెందుతుందన్నారు. ఆ కోవలోనే ప్రధాని వాజపేయి ముందు వరుసులో నిలువగా ఛాయ్ వాలాను ప్రధాని చేసిన అంశంలో భారతీయులు ఎంతో గొప్పవారన్నారు. ఈ దేశంలో 50 ఏళ్లు పాటు ఒక పార్టీ పరిపాలన సాగించిందని అయితే వారు పూర్తిగా దేశాన్ని చెడగొట్టారని తాను అనబోనని అయితే అభివృద్ధి మాత్రం చేయలేకపోయారన్నారు. భాజాపా హయాంలో ఈ దేశ ప్రజలు అందించిన సహకారంతో అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. తాను సామాన్య కార్యకర్త నుంచి పార్టీ నిర్దేశించిన విధంగా ముందుకు సాగానన్నారు. తనకు పలు సందర్భాల్లో పార్టీ ప్రోత్సహించడం జరిగిందన్నారు.

## నరెడ్కో భేటీ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి, బిల్డ్ నౌ అప్లికేషన్లు రియల్ ఎస్టేట్ రంగానికి ఎంతో దోహదపడనున్నాయని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ పేర్కొంది. ధరణి స్థానంలో భూ భారతితో గతంలో ఉన్న భూముల లావాదేవీలకు సంబంధించిన వివాదాలకు తెర పడనుందని నరెడ్కో స్పష్టం చేసింది. టీజీ బీ పాస్ స్థానంలో బిల్డ్ నౌ అప్లికేషన్ ద్వార భవన నిర్మాణాలకు గంటల్లోనే అనుమతులు లభించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నరెడ్కో ప్రతినిధులు తెలిపారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ నిర్మాణరంగానికి మంచి భవిష్యత్తు ఉందని, రియల్ ఎస్టేట్ రంగానికి తెలంగాణ సర్కార్ మంచి ప్రోత్సాహాన్ని అందిస్తోందని అన్నారు.

## ఉగ్రవాదుల స్కెచ్ ల, ఫోటోలను విడుదల చేసిన భద్రతా సంస్థలు

హైదరాబాద్ పెన్ పవర్: కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై కాల్పులకు జరిపిన ఉగ్రవాదుల స్కెచ్ ల, ఫోటోలను భద్రతా సంస్థలు విడుదల చేశాయి. ముగ్గురు ఉగ్రవాదులను ఆసిఫ్ ఫుజి, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ముగ్గురు నుండి నలుగురు ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నట్లు అధికారులు చెప్పారు. పహల్గామ్‌లోని ప్రసిద్ధ బైసరన్ గడ్డి మైదానంలో %ాకు%47 గన్స్ తో 20 నిమిషాల పాటు నిరంతరం కాల్పులు జరిపారని సమాచారం. దాడి చేసిన వారు నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (%ాను%) అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సభ్యులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.జమ్మూ కాశ్మీర్‌లోని బహల్గామ్‌లో మంగళవారం బైసరన్ లోయలో ఉగ్రవాదుల కాల్పుల్లో 26 పర్యాటకులు మరణించారు. పేరు, మతం అడిగి మరీ.. దారుణంగా కుటుంబ సభ్యుల ముందే కాల్చి చంపారు.కాగా, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలతో బయటపడిన వారిని మరియు బాధితుల కుటుంబాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా కలిశారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## జమ్ముకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా రాష్ట్ర బిజెపి నేతలు నిరసన



హైదరాబాద్ పెన్ పవర్: జమ్ముకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా రాష్ట్ర బిజెపి నేతలు నిరసన చేపట్టారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద బిజెపి నిరసన కార్యక్రమం చేపట్టింది.ఈనిరసనలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపిలు లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, తదితర నేతలు పాల్గొని పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చేతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి.. చేతిలో జాతీయ జెండా పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మృతులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉగ్రదాడి దోషులను విడిచిపెట్టే ప్రసక్తి లేదన్నారు. పాకిస్థాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ ఉగ్రదాడిలో ఇప్పటివరకు 26మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంత మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ప్రతి గ్రామంలో రుణమాఫీ, రైతుభరోసా ఫ్లెక్సీలు..




హైదరాబాద్ పెన్ పవర్:
తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల లబ్ధిదారుల వివరాలతో ఊరూరా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనుంది. దీని కోసం వ్యవసాయ శాఖ రూ. 28.35 కోట్లు విడుదల చేసింది. ఒక్కో గ్రామానికి మూడు ఫ్లెక్సీల చొప్పున మొత్తం 8.10 లక్షల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ పొందిన 24.76 లక్షల మంది రైతుల పేర్ల కోసం రూ. 7.35 కోట్లు, రైతు భరోసా పొందిన 69.98 లక్షల మంది రైతుల పేర్ల కోసం రూ. 21 కోట్లు కేటాయించారు. అత్యధికంగా నల్గొండ జిల్లాకు రూ. 2.13 కోట్లు విడుదల చేశారు.తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంగతి తెలిసిందే. హామీ ఇచ్చిన మేరకు రూ. 2 లక్షల వరకు రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేశారు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇక రైతు భరోసా పథకం కింద.. అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పెట్టుబడి సాయం అందిస్తున్నారు.ఖరీఫ్, రబీ రెండు విడతల్లో రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. 2025 జనవరి 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. తొలి విడతలో 563 గ్రామాల్లోని 4,41,911 మంది రైతులకు పెట్టుబడి సాయం అందించారు. 17.03 లక్షల మంది రైతులకు ఒక ఎకరా వరకు సాగు భూమికి నిధులు జమ చేశారు. విడుతల మొత్తం 69 లక్షల రైతుల అకౌంట్లలో కూడా డబ్బులు జమ చేశారు. ఈ నేపథ్యంలో ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సర్కార్ భావిస్తోంది.అందులో భాగంగా తెలంగాణలో అమలవుతున్న పంట రుణాలమాఫీ, రైతుభరోసా పథకాలపై తెలంగాణ వ్యాప్తంగా ఊరూరా ఫ్లెక్సీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందు కోసం రూ.28.35 కోట్లను వ్యవసాయశాఖ ద్వారా నిధులు విడుదల చేసింది. రూ.2 లక్షలలోపు రుణమాఫీ అయిన మొత్తం లబ్ధిదారులు, రైతుభరోసా సాయం పొందిన వారి వివరాలను ఈ ఫ్లెక్సీలలో ప్రదర్శించాలని సర్కార్ ఆదేశించింది. ఒక్కో గ్రామానికి మూడు చొప్పున ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో ఫ్లెక్సీకి రూ.350 చొప్పున వెచ్చించాలని అధికారులు నిర్ణయించారు. మొత్తం 8.10 లక్షల ఫ్లెక్సీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.తెలంగాణలో 24,76,158 మంది రైతులకు రుణమాఫీ అయిందని సర్కార్ చెబుతోంది. వారి పేర్లను 2.10 లక్షల ఫ్లెక్సీలలో రాయించేందుకు వీలుగా మొత్తంగా రూ.7.35 కోట్లను విడుదల చేశారు. రైతుభరోసాలో 69,98,729 మందికి సాయం అందినందున వారి పేర్లను 6 లక్షల ఫ్లెక్సీలలో రాయించేందుకు వీలుగా రూ.21 కోట్లను విడుదల చేస్తున్నట్లు వ్యవసాయశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అత్యధికంగా నల్గొండ జిల్లాకు రూ.2.13 కోట్ల నిధులు విడుదల చేసింది.

# అంబేద్కర్ విగ్రహ సందర్శన నిలిపివేత

హైదరాబాద్ పెన్ పవర్:
హైదరాబాద్ నడిబొడ్డున కొలువుదీరిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం.. రాజ్యాంగ నిర్మాతకు ఘనమైన నివాళిగా నిలుస్తోంది. ఈ స్ఫూర్తిదాయకమైన విగ్రహాన్ని సందర్శించేందుకు ప్రజలు ఎంతో ఉత్సాహం చూపుతున్నప్పటికీ.. అధికారులు తాత్కాలికంగా సందర్శనను నిలిపివేశారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా అనుమతించిన తర్వాత.. సోమవారం నుంచి మళ్లీ నిలిపివేయడానికి కారణం మ్యూజియంలో కొన్ని అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయవలసి ఉండటమే కాకుండా.. స్వల్ప మరమ్మతులు కూడా చేపట్టవలసి ఉంది.ఈ పనులు పూర్తయిన వెంటనే విగ్రహ ప్రాంగణం పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలియజేశారు. ఈ విషయాన్ని నగర పౌరులు గమనించవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు, ఆయన చేసిన అవిరళ పోరాటానికి ఒక సజీవ సాక్ష్యం ఈ విగ్రహం. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ఈ దేశానికి ఒక దిక్సూచిలాంటిది. అలాంటి మహనీయుడి స్మారక చిహ్నం హైదరాబాద్‌లో నెలకొల్పడం ప్రతి తెలంగాణా పౌరుడికి గర్వకారణం.హైదరాబాద్‌లో 2013 సంవత్సరం ఏప్రిల్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని నాటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. 125 అడుగుల ఎత్తయిన ఈ విగ్రహం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.146 కోట్లు ఖర్చు చేసింది. ట్యాంక్ బండ్ ఎదురుగా కొలువుదీరిన అంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా.. బేస్‌మెంట్ ఎత్తు 50 అడుగులు. ఎన్టీఆర్ గార్డెన్స్ పక్కన 11.4 ఎకరాల విస్తీర్ణంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం బేస్‌మెంట్‌లోనూ మ్యూజియం, లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహం నిర్మాణం కోసం 791 టన్నుల స్టీల్, 96 మెట్రిక్ టన్నుల ఇత్తడిని ఉపయోగించారు. ..!ప్రముఖ శిల్పులచే అత్యంత కళాత్మకంగా ఈ విగ్రహాన్ని మలచారు. అంతేకాకుండా.. విగ్రహం చుట్టూ ఒక విశాలమైన ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ప్రాంగణంలో అంబేద్కర్ జీవిత చరిత్రను తెలిపే ఒక అద్భుతమైన మ్యూజియం, వివిధ సమావేశాల కోసం ఒక పెద్ద సమావేశ మందిరం వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి.సందర్శకులు అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను తెలుసుకోవడానికి... ఆయన గొప్ప ఆశయాలను గుర్తుచేసుకోవడానికి ఈ ప్రదేశం ఒక ఉత్తమ వేదికగా నిలుస్తుంది. మ్యూజియంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు. దీని తర్వాత మళ్లీ ప్రజలకు అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు. అప్పటివరకు నగరవాసులు సహకరించాలని, అధికారులు తీసుకుంటున్న చర్యలను అర్థం చేసుకోవాలని కోరుతున్నారు.

# ఉగ్రవాదుల దాడిలో పెద్దల్ని కోల్పోయిన రెండు తెలుగు కుటుంబాలు

## ఒకరు చంద్రమౌళి, మరొకరు మధుసూదన్



**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగువారు చనిపోయారు. విశాఖకు చెందిన వి రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమళి ఉగ్రవావాదుల కాల్పుల్లో ప్రాణఆలు కోల్పోయారు. కుటుంబ సభ్యులు పహల్గాంకు బయల్దేరి వెళ్లారు. ఉగ్రవాదుల దాడినుంచి తప్పించుకునే ప్రయత్నంలో పారిపోతున్న చంద్రమౌళిని వెంటాడి కాల్చేశారని భద్రతా వర్గాలు చెప్పాయి. చంద్రమౌళి మృతదేహాన్ని సహచర టూరిస్టులు గుర్తించారు. చంద్రమౌళిది పాండురంగపురం. దీంతో ఆ ప్రాంతంలో విషాద చాయలు అలముకున్నాయి. ప్రత్యేక విమానంలో చంద్రమౌళి మృతదేహాన్ని విశాఖకు తీసుకు రానున్నారు. జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిలో కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కూడా చనిపోయారు. బెంగళూరులో స్థిరపడ్డ మధుసూదన్ కుటుంబ సభ్యులతో విహారయాత్రకు వెళ్ళగా ఘటన జరిగింది. %×దీవీ% సాఫ్ట్వేర్ కంపెనీలో సీనియర్ ఆర్కిటెక్ట్ విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ ను ఉగ్రవాదులు హిందువా, ముస్లిమా అని ఆరా తీసి కాల్చి చంపారు. కావలి అన్నాల వారి వీధిలో నివాసముండే సోమిశెట్టి తిరుపాలు , పద్మ దంపతుల కుమారుడు. మృతుడు మధుసూదన్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేడు ప్రత్యేక విమానంలో మృతదేహాన్ని చెన్నైకి తరలిస్తారు. సాయంత్రంకి కావలికి చేరుకొనున్న మధుసూదన్ పార్థవ దేహం వస్తారు. తల్లిదండ్రులకు గుండె జబ్బు ఉండటంతో వారికి విషయం తెలియకుండా బంధువులు జాగ్రత్త పడుతున్నారు. ప్రాణాలు కోల్పోయిన ఏపీ తెలుగు సంఘం సభ్యులు జేఎస్ చంద్రమౌళి, మధుసూదన్‌లకి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో తమ ఆలోచనలు, ప్రార్థనలు వారి కుటుంబాలకు అండగా ఉన్నాయని, ఈ అపారమైన నష్టాన్ని తట్టుకునే శక్తిని వారు పొందాలని తాను ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజానికి మచ్చ అని సీఎం చంద్రబాబు చెప్పారు.ఉగ్రవాదం, హింస వారు ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల ఏదీ సాధించలేరని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంఘీభావంగా నిలుస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రవాదంపై ధృఢమైన, నిర్ణయాత్మక చర్యతో ప్రతిస్పందించడానికి తమ నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు అన్నారు .మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది. చంద్రబాబునాయుడు ఉగ్రదాడి మృతులకు నివాళి అర్పించనున్నారు.

హనీమూన్ వచ్చిన దంపతులు

### భర్తను చంపేసిన టెర్రరిస్టులు

ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయి నిర్జీవంగా పడిఉన్న భర్త.. పక్కనే మౌనంగా రోదిస్తున్న అతని భార్య, సమీపంలోనే ఓ బ్యాగు.. ఈ ఒక్క ఫోటోతోనే ఇంటర్నెట్ ప్రపంచం విషాదంలో మునిగిపోయింది. జమ్మూకశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం పహల్ గామ్ మంగళవారం ఉగ్రమూకలు జరిపిన దాడిలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ కాల్పులు జరిగాయి.ఈ ఫోటో ఎవరిదనే దానిపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఇది ఒరిజినల్‌గా ఎక్కడి నుంచి వచ్చిందో తెలీదు కానీ.. %ఖీుఎవఎశీశీని, ×అర్ఖుస్త్రతీఖుఎ, ఔష్ట్రఖ్యిఖుజూజూ% లో ఈ ఫోటో విస్తృతంగా సర్క్యులేట్ అవుతోంది. చాలామంది ఈ ఫోటోను ఈ ప్రమాదంలో చనిపోయిన ఇండియన్ నేవీ అధికారి వినయ్ నర్వాల్ ది అంటున్నారు. "ఈ ఫోటో ఎన్నటికీ మనల్ని వెన్నాడుతుంది" అని చాలా మంది కామెంట్ చేస్తున్నారు.కొంతమంది ఈ మధ్య ట్రెండింగ్ అయిన జిబ్లి ట్రెండ్లో కూడా ఈ ఫోటో చేశారు.

హర్యాణలోని కర్నల్‌కు చెందిన వినల్ నర్వాల్‌కు వారం రోజుల కిందటే పెళ్లైంది. ఏప్రిల్ 19న అతని వివాహ రిసెప్షన్ జరిగింది. భార్యతో కలిసి కశ్మీర్ విహారయాత్రకు వచ్చాడు. ఈ ప్రమాదంలో అతను చనిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. వినయ్ నర్వాల్ కొచ్చిలో పనిచేస్తున్నాడు.వినయ్ నర్వాల్‌కు ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తికి దగ్గరి పోలికలు కనిపిస్తున్నాయి. అందుకే చాలా మంది ఆ ఫోటో వినయ్‌దే అని విశ్వసిస్తున్నారు. కానీ దాన్ని ఎవరూ అధికారికంగా ధృవీకరించలేకపోయారు. ఒకవేళ అది వినయ్ నర్వాల్ ది అయినా కాకపోయినా ఈ ఫోటో మాత్రం ఓ విషాద చిత్రంగా చాలా కాలం అందరికీ గుర్తుంటుంది.అనంతనాగ్ జిల్లాలోని పహల్‌గమ్ లో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాద గ్రూపులు కాల్పులకు తెగబడ్డాయి. సైనిక దుస్తుల్లో వచ్చిన తీవ్రవాదులు కాల్పులు జరిపారు. 26మంది ఈ ఘటనలో చనిపోయినట్లుగా అధికారవర్గాలు ధృవీకరించాయి. క్షతగాత్రులు అనంతనాగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కశ్మీర్‌లో ఈ మధ్య కాలంలో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇది.

### పేరు, మతం అడిగి మరీ చంపేశారు

జమ్ము కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం ప్రాంతంలో పర్యటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో 26 మంది మరణించారు, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఇంటెలిజెన్స్ బ్యూరో పనిచేసే మనీశ్ రంజన్ అనే ఉద్యోగితో పాటు విశాఖపట్నం వాసి చంద్రబౌళి ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. పారిపోతున్న చంద్రమౌళిని ఉగ్రవాదులు వెంటాడి కాల్పులు జరిపి హత్య చేశారని సమాచారం.మంగళవారం మధ్యాహ్నం బైసారన్ అనే కొండపై ఉన్న చెట్లు, పొదల నుంచి ఆయుధాలతో ఉగ్రవాదులు బయటకు వచ్చి, 40 మంది పర్యటకులను చుట్టుముట్టారు. విచక్షణారహితంగా వారిపై కాల్పులు జరిపి బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ ఉగ్రదాడిలో మరణించిన మందిలో ఇద్దరు విదేశీయులు ఉండగా, ఒకరు యూఏఈ, మరొకరు నేపాల్‌కు చెందినవారు, ఇద్దరు స్థానికులు ఉన్నారని ఓ అధికారి వివరాలను తెలిపారు.ఉగ్రవాదులు పర్యాటకులను చుట్టుముట్టిన తరువాత వారి పేరు, మతం గురించి వివరాలు ఆరాతీసిన తరువాత కాల్పులు జరిపారని పర్యాటకులు కొందరు చెబుతున్నారు. మంగళవారం ఉదయం పర్యటకులు సందర్శించడానికి వెళ్ళిన బైసారన్‌లో ఈ ఉగ్రదాడి జరిగింది. గుర్తు తెలియని దుండగులు పర్యటాకులను చుట్టుముట్టి వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి తెలిపారు. కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరికి బుల్లెట్ గాయాలయ్యాయని చెప్పారు. కాల్పులు మొదలైన వెంటనే పర్యాటకులు, స్థానికులు అక్కడి నుంచి ప్రాణభయంతో పారిపోయారని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.. తన భర్తను ఉగ్రవాదులు కాల్చి చంపారని.. అంతకుముందు వారు పర్యాటకులు అని ఉగ్రవాదులు తెలుసుకున్నారు. "నా భర్త నా పక్కనే నిల్చుని ఉన్నాడు. అప్పుడు ఒక ఉగ్రవాది) వచ్చి అతన్ని కాల్చి చంపాడు. వివరాలు, మతం అడిగిన తరువాత అతను అతను ముస్లిం కాదేమో అని అంటూనే కాల్చి చంపాడని ఓ మహిళా బాధితురాలు ఏబీపీ న్యూస్‌కు తెలిపారు.

### ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి హత్య

టెర్రరిస్ట్ రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థకు చెందిన టెర్రరిస్టులు హైదరాబాద్ కు చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని కాల్చి చంపారు. కోఠిలోని సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీసులో మనీశ్ రంజన్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. తన కుటుంబసభ్యులతో కలిసి కశ్మీర్ పర్యటనకు వెళ్లిన మనీశ్ రంజన్‌ను ఆయన భార్య, ఇద్దరు పిల్లల ముందే కాల్చి చంపారు. ఐడీ కార్డు చూసి, వివరాలు అడిగి మరీ మనీశ్ రంజన్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. మనీశ్ స్వస్థలం బిహార్ కాగా, ఆయన హైదరాబాద్ లో జాబ్ చేస్తున్నారు. కుటుంబసభ్యులను వదిలిపెట్టి కేవలం మనీశ్ రంజన్ పై ఉగ్రవాదులు కాల్పులు జరిపి హత్య చేశారు. మొత్తం ఉగ్రదాడుల్లో 28 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.దాడి వార్త బయటకు వచ్చిన వెంటనే, పహల్గాం రోడ్లు, వీధులు అంతా శూన్యంగా మారిపోయాయి. కశ్మీర్‌లో చాలా సంవత్సరాలుగా తీవ్రవాదం కొనసాగుతున్నప్పటికీ, ఆర్టికల్ 370 రద్దు తరువాత పర్యాటకం పెరుగుతోంది. కొన్ని రోజుల తరువాత జూలై 3న అమర్నాథ్ యాత్ర ప్రారంభం కానుంది.

# శ్రీనగర్ బంద్ సంపూర్ణం..

**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని అందమైన కొండ ప్రాంతం పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ముందుగా పర్యాటకులను మతం గురించి అడిగిన తర్వాత వారిని కాల్చి చంపారు. చంపడానికి ముందు ఉగ్రవాదులు పర్యాటకులను కల్మాని చదవమని అడిగారు. ఉగ్రవాదుల బుల్లెట్లకు అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. భూలోక స్వర్గంగా పిలువబడే కాశ్మీర్‌లో.. ఉగ్రవాదులు క్షణంలో నరకం లాంటి పరిస్థితులను సృష్టించారు. ఈ దాడికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమై నిరసన తెలుపుతోంది. దాడి తర్వాత కాశ్మీరీలు దుఃఖంలో, కోపంలో ఉన్నారు. తమ అతిథులపై చేసిన దాడికి వారు చింతిస్తున్నారు.కశ్మీరీలు ఏకమై ఈ దాడిని తీవ్ర పదజాలంతో ఖండించారు. ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. ఈ దుష్ట చర్యతో స్థానిక ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఉగ్రవాద దాడికి నిరసనగా కశ్మీర్‌లోని మసీదుల నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఖారీ మంజూర్ ఖాస్మీ కిష్త్వార్ బంద్‌కు పిలుపునిచ్చారు. మర్కాజీ షురా బుధవారం కాశ్మీర్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ దాడికి వ్యతిరేకంగా కశ్మీరీ ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. ఇక్కడి ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహిస్తూ, ప్రభుత్వం ఉగ్రవాదులకు అత్యంత కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు.అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ నుంచి మొత్తం కశ్మీర్ ప్రాంతం వరకు ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీలు చేపట్టారు. మసీదుల ఇమామ్‌లు లౌడ్‌స్పీకర్ల ద్వారా ఉగ్రవాదులు ఇస్లాం, కశ్మీరులకు శత్రువులు అని ప్రకటిస్తున్నారు. మంగళవారం దాడి తర్వాత దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు బుధవారం కాశ్మీర్ బంద్ పాటించాలని కశ్మీర్‌లోని చాలా మసీదుల నుంచి విజ్ఞప్తి వచ్చింది.కిష్త్వార్‌లోని మసీదు నుంచి "పహల్గామ్‌లో జరిగిన హృదయ విదారక సంఘటనలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదం పేరుతో ప్రజలు చంపబడ్డారు. మొత్తం ఇస్లామియా దీనిని తీవ్రంగా ఖండిస్తుంది. దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దోషులు ఎవరైనా వారిని కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి నిరసనగా కిష్త్వార్ బుధవారం బంద్ పాటించనున్నామని ప్రకటించింది.

### ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్

"ముందుగా మేము భారతదేశ నివాసులం, తరువాత కాశ్మీరీలం."

మంగళవారం రాత్రి జరిగిన దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించేందుకు అనంత్‌నాగ్, పహల్గామ్, కుప్వారా, బారాముల్లా, బండిపోరా, పుల్వామా, బుద్గామ్, షోపియన్, శ్రీనగర్‌లలో కొవ్వొత్తుల ర్యాలీలు జరిగాయి.

## పహల్గాం మారణహోమానికి ఖలీద్ ప్రధాన సూత్రధారి

హైదరాబాద్ పెన్ పవర్:జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన మారణ హోమంలో మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ ఉగ్రదాడి వెనుక పాక్ లష్కరే కమాండర్ ఖలీద్ అలియాస్ సైఫుల్లా కసూరి హత్యం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాన సూత్రధారి ఈయనే అని కూడా తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా పహల్గాం ఉగ్రదాడికి ఈయనే దగ్గరుండి ప్లాన్ చేసినట్లు సమాచారం. అసలు ఇతడెవరు, పహల్గాంలో దాడి ఎందుకు చేయాలనుకున్నాడో తెలుసుకునేందుకు దర్యాప్తు బృందాలు కూడా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాయి. .సైఫుల్లా కసూరి అలియాస్ ఖలీద్.. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే సంస్థలో కీలక వ్యక్తి. అలాగే లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్‌కు అత్యంత సన్నిహితుడు కూడా. ఖలీద్ ప్రస్తుతం లష్కరే పెషావర్ ప్రధాన కార్యాలయానికి అధిపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే మిల్లీ ముస్లింలీగ్ సంస్థకు అధ్యక్షుడిగా కూడా పని చేస్తున్నారు. అయితే ఇదంతా హఫీజ్ సయీద్‌కు చెందిన జమాత్ ఉద్ దవా (జేయూడీ)కి రాజకీయ విభాగం. ఈ జమాత్ విభాగం పంజాబ్ ప్రావిన్సు సమన్వయ విభాగం కూడా ఇతడే చూస్తున్నాడు. ఇదంతా బాగానే ఉండగా జేయూడీని అమెరికా విదేశాంగ శాఖ లష్కరే అనుబంధ సంస్థగా గుర్తించి ఉగ్ర ముద్ర వేసింది.అయితే ప్రస్తుతం ఖలీద్ ఇస్లామాబాద్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఐఎస్ఐ, పాక్ ఆర్మీతో కూడా ఇతడికి చాలా సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా పాక్ ఆర్మీలో పని చేసిన ఆసిఫ్ ఫౌజీ అనే వ్యక్తితో సన్నిహిత చర్యలు జరిపి.. ఉగ్రవాదుల బృందానికి నాయకుడిగా ఖలీజ్ నియమించినట్లు అంతా భావిస్తున్నారు. ఇప్పటికే దర్యాప్తు బృందాలు విడుదల చేసిన ఊహాచిత్రాల్లో ఆసిఫ్ ఫౌజీ ఫొటో కూడా ఉంది. ఈయన నేతృత్వంలోనే పీఓకేకి చెందిన మరో ఇద్దరు వ్యక్తుల సాయ తీసుకుని దాడికి పాల్పడ్డట్లు నిఘా సంస్థలు గుర్తించినట్లు జాతీయ మీడియా చెబుతోంది.అయితే ఈ నలుగురు నిందితులకు పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నాయని.. వీరికి ముగ్గురు స్థానికులు సాయం కూడా చేశారని తెలుస్తోంది. అయితే ఇందులో ఇద్దరు పాకిస్థానీలు కాగా.. మరో ఇద్దరు విదేశాలకు చెందిన వారని సమాచారం. ముష్కరులు దాడి సమయంలో పష్తూన్ భాషలో మాట్లాడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ద్వారా అధికారులు తెలుసుకున్నారు. చూడాలి మరి ఈ కేసులో అసలు నిందితులు ఎవరనేది ఎప్పుడు తేలుస్తారనేది.

### 600లకు 600 మార్కులు

హైదరాబాద్ పెన్ పవర్:ఏపీ పదో తరగతి ఫలితాలలో గతంలో ఎన్నడూ లేనంతగా ఉత్తీర్ణత శాతం నమోదైంది. నేడు విడుదలైన టెన్త్ ఎగ్జామ్ ఫలితాల్లో ఓ విద్యార్థిని చరిత్ర సృష్టించింది. కాకినాడకు చెందిన నేహాంజని అనే విద్యార్థిని ఏకంగా 600 మార్కులకుగానూ 600 స్కోర్ చేసింది. ఏపీ చరిత్రలో 100 శాతం మార్కులు సాధించిన తొలి విద్యార్థినిగా నేహాంజని సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆమె కాకినాడలోని భాష్యం స్కూల్ విద్యార్థిని అని సమాచారం. అయితే ల్యాంగ్వేజ్ పేపర్లలో సైతం 100కు వంద మార్కులు రావడం, మొత్తానికి వంద శాతం మార్కులు సాధించడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు.మరోవైపు ఎండ అనిత అనే విద్యార్థిని 599 మార్కులతో సత్తా చాటింది. ఆమె ఎలమంచిలిలోని చైతన్య స్కూల్‌లో చదివినట్లు సమాచారం. పల్నాడు జిల్లాలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థినికి 598 మార్కులతో దుమ్మురేపింది. ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదివిన పావని చంద్రిక అనే విద్యార్థిని కేవలం 2 మార్కులు మాత్రమే కోల్పోయింది. కానీ ప్రభుత్వ పాఠశాలలో చదివి స్టేట్ ర్యాంక్ మార్కులు తెచ్చుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో పదో తరగతి పరీక్షల ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ ఏడాది టెన్త్ పరీక్షలలో 81.14 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. టెన్త్ క్లాస్ పరీక్షలకు 6,14,459 మంది విద్యార్థులు హాజరు కాగా, వీరిలో 4,98,585 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అధికారిక వెబ్‌సైట్ లో, ఏపీపీ దేశం వెబ్‌సైట్‌లో ఏపీ టెన్త్ విద్యార్థులు తమ ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. వాట్సాప్ మన మిత్ర యాప్ ద్వారా సైతం ఫలితాలు తెలుసుకోవచ్చు.

# సన్‌సిటీ మరియు కోకాపేటలో తనిష్క్ రెండు కొత్త స్టోర్‌లప్రారంభం



హైదరాబాద్ పెన్ పవర్:

టాటా హౌస్ నుండి భారతదేశపు అతిపెద్ద ఆభరణాల రిటైల్ బ్రాండ్ అయిన తనిష్క్, హైదరాబాద్‌లోని సన్‌సిటీ మరియు కోకాపేటలో తన గ్రాండ్ స్టోర్‌ను ప్రారంభించడంతో తన రిటైల్ పాదముద్రను విస్తరించింది.సన్‌సిటీ స్టోర్‌ను చీఫ్ పీపుల్ ఆఫీసర్ శ్రీ స్వదేశ్ కుమార్ బెహెరా మరియు రీజినల్ బిజినెస్ హెడ్ - సౌత్ శ్రీ అజయ్ ద్వివేది ప్రారంభించారు.రెండు కొత్త స్టోర్‌లు బంగారం, వజ్రాలు, కుందన్, పోల్కీ మరియు అత్యాధునికమైన డిజైన్‌లతో సహా అద్భుతమైన ఆభరణాల శ్రేణిని, అలాగే ప్రతి అభిరుచికి తగినట్లుగా ప్రత్యేకమైన వివాహ సేకరణను ప్రదర్శించాయి.డెబ్బై ఐదు వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న సన్‌సిటీ స్టోర్ మరియు ఎనభై ఐదు వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న కోకాపేట స్టోర్, అద్భుతమైన బంగారం, వజ్రాలు, కుందన్ మరియు పోల్కీలో విలక్షణమైన తనిష్క్ ఆభరణాల డిజైన్‌ల విస్తృత ఎంపికను అందిస్తుంది. దీనితో పాటు, ఈ స్టోర్ హిందూ వివాహ పవిత్ర అంశాల నుండి ప్రేరణ పొందిన 'దార్' (గాజు పాడితో పూత చేయబడిన ప్రత్యేకమైన మంగళసూత్రాలు) అందిస్తుంది.అంతేకాకుండా, ఈ స్టోర్‌లో దేవత మరియు ఆమె వివిధ రూపాల నుండి ప్రేరణ పొందిన ప్రత్యేకమైన వరమహాలక్ష్మి సేకరణ 'ఆర్ద'(దేవతల రూపాలతో కూడి వున్న ఆభరణం) కూడా ఉంది.అదనంగా, ఈ స్టోర్ పురుషుల కోసం మాత్రమే ప్రత్యేకమైన ఆభరణాల శ్రేణి 'అవీర్'(రాజసం ఉట్టిపడేల) ను అందిస్తుంది, అలాగే తనిష్క్ యొక్క అంకితమైన వివాహ ఆభరణాల ఉప-బ్రాండ్ 'రివా'(సంప్రదాయమైన సేకరణ ) నుండి అద్భుతమైన ఆభరణాలను అందిస్తుంది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళల ఫ్యాషన్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రివాహ్ జాగ్రత్తగా రూపొందించబడింది మరియు వివాహ షాపింగ్ కోసం ఒక-స్టాప్ గమ్యస్థానంగా అభివృద్ధి చెందింది.ఈ గ్రాండ్ ప్రారంభోత్సవంలో భాగంగా, బ్రాండ్ ఒక అద్భుతమైన ఆఫర్‌ను అందిస్తోంది, దీనిలో వినియోగదారులు ప్రతి కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం పొందవచ్చులి. ఈ ఆఫర్ 2025 ఏప్రిల్ 23 నుండి ఏప్రిల్ 25 వరకు చెల్లుతుంది.ప్రారంభోత్సవం సందర్భంగా సౌత్ రీజినల్ బిజినెస్ హెడ్ శ్రీ అజయ్ ద్వివేది మాట్లాడుతూ, "భారతదేశంలో అత్యంత ప్రియమైన ఆభరణాల బ్రాండ్లలో ఒకటిగా, తనిష్క్ మా కస్టమర్లకు అసాధారణమైన సేవలను అందించడానికి అంకితభావంతో ఉందని తెలిపారు.అన్ని తనిష్క్ స్టోర్లలో కారట్‌మీటర్ అమర్చబడి ఉంటుంది, ఇది కస్టమర్లు తమ బంగారం స్వచ్ఛతను అత్యంత సమర్థవంతంగా తనిఖీ చేయడానికి వీలు కల్పిస్తుంది. తనిష్క్ రిటైల్ చైన్ ప్రస్తుతం 300 కంటే ఎక్కువ నగరాల్లో 500o ప్రత్యేకమైన బోటిక్‌లలో విస్తరించి ఉందని పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.

# "పహెల్గావ్ పాఠం: భారత మార్కెట్ పై కుట్రనా?

హైదరాబాద్ పెన్ పవర్:

ఇటీవల మన దేశంలో రెండు ప్రధాన సంఘటనలు జరిగాయి..ఒకటి అమెరికాలో ఉగ్రవాద సంబంధాలపై అరెస్ట్ అయిన వ్యక్తిని (రాణా) భారతదేశానికి ప్రత్యేక చర్యల ద్వారా తీసుకురావడం. రెండోది మత సంబంధ చట్టం'ను తీసుకురావడం. ఇలాంటి ముఖ్యమైన రెండు సంఘటనలు జరుగుతాయని ముందే తెలిసినప్పుడు భారత్ ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉండె. అయితే, ఉగ్రవాద విషవలయం అత్యంత ప్రమాదకరమైనది..ఒక ఆకారం లేని విస్తృత పరిధిని కలిగి ఉంది.దశాబ్దాలు, శతాబ్దాలుగా ఉగ్రవాదంపై పోరుచేస్తున్న అగ్రదేశాలు, అత్యంత సాంకేతిక రంగ దేశాలు కూడా ఇప్పటివరకూ ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేయలేకపోయాయి. ప్రపంచంలోనే అత్యంత నిఘా దేశాల్లో ఒకటైన ఇజ్రాయెల్ కూడా ఇటీవల కాలంలో తీవ్ర విషాదాన్ని మూటగట్టుకుంది.పహెల్గావ్ ఉగ్రదాడి అత్యంత పాశవికమైనదే. ఇదే సంఘటన అమెరికా, చైనా లేదా ఇజ్రాయెల్ లోనో జరిగివుంటే ఉగ్రరూపలపై విరుచకపడేవి. ఇజ్రాయెల్ తన భద్రత విషయంలో తీసుకునే చర్యలు గమనార్హమైనవే. ఇప్పుడు భారత్ కూడా ఏం చేయబోతున్నదనేది ముఖ్యమైన అంశం. పై దేశాల మాదిరిగా చేయాలనేది భారత్ విధానం కానప్పటికీ దేశ ప్రజల భద్రతకు రాజీపడేతత్వం భారత్ కు, భారతీయులకూ ఏమాత్రం లేదు..ఉండదు. ప్రస్తుతం భారత్ లో జరిగిన దాడులకు ప్రపంచ ఆర్థిక రాజకీయాలకు ఏమైనా సంబంధము ఉన్నదో అనే కోణంలో కూడా అన్వేషించాలి. అగ్ర రాజ్యాల దేశాల ఆర్థిక వ్యవస్థ మునుపెన్నడూ లేనివిధంగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కోవడం, శత్రుత్వ లేదా మిత్రుత్వ రూపంలో ఉన్న వాణిజ్య పోటీ దేశాల చూపు కూడా ఇప్పుడు భారత్ విస్తృత మార్కెట్ పై ఉంది. ఇక్కడ అభద్రతా పరిస్థితులను సృష్టించడం ద్వారా వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలను పొందేందుకు కొన్ని దేశాలు కుయుక్తులకు పాల్పడే అవకాశం కూడా లేకపోలేదు. ఏది ఏమైనా భారత్ అప్రమత్తంగా ఉండి మన అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థ మార్కెట్ ను మరింత పటిష్టం చేసుకోవాలి. అంతేకాదు భారతావని బదులు తీర్చుకోవడమే కాదు ఉగ్రమూలాల్ని కూకటివేళ్లతో సహా నిర్మూలించి వసుధైక కుటుంబానికి కేంద్రస్థానం కావాలి. భద్రతకు రాజీపడని భారత్, న్యాయం కోసం నిలబడే భారత్ %-% ఇదే మన తీరూ, దీక్ష. జై భారత్!